ఘనంగా గణిత దినోత్సవం

చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాల, కళాశాలల్లో శుక్రవారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఉపాధ్యాయులు గణితశాస్త్ర ప్రాముఖ్యత, ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. మ్యాథ్స్ టీచర్లను విద్యార్థులు, పలువురు శాలువాలతో సన్మానించారు. జమ్మికుంట పట్టణంలో రామానుజన్, గీతాజయంతి నిర్వహించారు. శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం అర్చకులు సముద్రాల ప్రసాదాచారి గీతా జయంతిపై మార్గదర్శనం చేశారు. అనంతరం విద్యార్థులు 50 అంశాలు ప్రదర్శించారు. మ్యాథమెటిక్స్‌పై రంగోళి, టాలెంట్ టెస్టు, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. మానకొండూర్ మండలంలోని గంగిపల్లి సరస్వతి విద్యామందిర్‌లో చదివి పోలీస్ ఉద్యోగాలు సాధించిన ముగ్గురు పూర్వవిద్యార్థులను కేంద్ర సెన్సార్ బోర్డు మెంబర్ రంగు భాస్కరాచారి శాలువాతో సన్మానించారు. శ్రీనివాస్‌నగర్ కేజీబీవీలో స్పెషల్ ఆఫీసర్ స్వప్న రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం విద్యార్థులు గణితంపై పట్టుసాధించడానికి చేపట్టిన ప్రయోగాలను పరిశీలించి అభినందించారు. శంకరపట్నం మండలం మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 1729 ఆకృతిలో కూర్చున్నారు. వివిధ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్


చొప్పదండి: బాలుర హైస్కూల్‌లో విద్యార్థులు వేసిన చిత్రం


హుజూరాబాద్‌రూరల్: ఏకశిల పాఠశాలలో..


జమ్మికుంట: గణిత ప్రదర్శనలు వివరిస్తున్న విద్యార్థులు



హుజూరాబాద్‌లో గణితశాస్త్ర ఉపాధ్యాయులకు సన్మానం


మానకొండూర్: ప్రయోగాలను పరిశీలిస్తున్న స్పెషల్‌ఆఫీసర్


మానకొండూర్: సన్మానిస్తున్న భాస్కరాచారి


శంకరపట్నం: మొలంగూర్‌లో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1729 ఆకృతిలో విద్యార్థులు


రామడుగు: రుద్రారం స్కూల్‌లో రంగోళి


మానకొండూర్: విద్యార్థులు గీసిన చిత్రం


చిగురుమామిడి: బొమ్మనపల్లి పాఠశాలలో క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

క్లుప్తంగా

కోరం లేక మండల సభ వాయిదా


సమావేశానికి హాజరైన ఎంపీపీ కవిత

రామడుగు: రామడుగు మండల సర్వసభ్య సమావేశం కోరం లేకపోవడంతో ఎంపీపీ కలిగేటి కవిత వాయిదా వేశారు. శుక్రవారం సమావేశానికి ఎంపీడీవో భాస్కర్‌రావు హాజరు కాగా ఎంపీపీ కలిగేటి కవితపై మండలానికి చెందిన పదిమంది ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానం పెడుతున్నట్లు కరీంనగర్ ఆర్డీవో మహేశ్‌ను కలిసి తీర్మాన పత్రం అందజేశారు. దీంతో సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీలు హాజరుకాలేదు. కోరం లేకపోవడంతో ఎంపీపీ సమావేశం వాయిదా వేస్తున్నట్లు ప్రకటించి వెళ్లిపోయారు.

గడ్డం వెంకటస్వామికి నివాళి


నివాళి అర్పిస్తున్న నాయకులు

హుజూరాబాద్: పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం దివంగత మాజీ ఎంపీ గడ్డం వెంకటస్వామి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ప్రజలకు వెంకటస్వామి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు వేముల పుష్పలత, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎర్ర రవీందర్, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అప్సర్, నాయకులు రియాజ్, ఎండీ తౌసిఫ్, లక్ష్మి, ప్రతాప నాగరాజ్, గంట కిరణ్‌రెడ్డి, అప్పాల రఘుపతి, ఇమ్మడి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

పీవీరావుకు...


పూలమాల వేస్తున్న మల్లికార్జున్

గన్నేరువరం: దళిత జాతి ఐక్యత, ప్రయోజనాల కోసం పోరాడి ప్రాణాలర్పించిన మహనీయుడు పీవీరావు అని ఆర్‌టీఐ ప్రచార కమిటీ చైర్మన్, జాతీయ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాసూరి మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం ఆయన వర్ధంతి సందర్భంగా మండలంలోని ఖాసీంపేట గ్రామంలో పీవీ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. షెడ్యూల్డ్ కులాల వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడటానికి కొంతమంది పార్టీ నాయకులను కలవడానికి న్యూఢిల్లీ వెళ్లి 2005 డిసెంబర్ 22న గుండెపోటుతో 56 ఏళ్ల వయస్సులో మృతి చెందారని తెలిపారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా అద్దంకి దయాకర్ తెలంగాణ మాల మహానాడు ఏర్పాటు చేసి ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు.

ఘనంగా అయ్యప్ప శోభాయాత్ర

వీణవంక: మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో శుక్రవారం అయ్యప్ప శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. గురుస్వామి గంగాడి ప్రకాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్పస్వాముల నృత్యాలు, మేళతాళాలతో పుర వీధుల గుండా ఊరేగింపు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు, సర్పంచ్ సౌజన్యతిరుపతిరెడ్డి, సింగిరెడ్డి మల్లారెడ్డి, సంపత్, సాయి, సంపత్, సమ్మిరెడ్డి, వంగల శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మురారి రాజ్ కుమార్, నల్ల శ్రీనివాస్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.


వీణవంక: అయ్యప్పస్వాముల శోభాయాత్ర

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

చొప్పదండి: పట్టణంలోని శివకేశవాలయం సమీపంలో నిర్మించిన దుర్గామాత ఆలయంలో శనివారం నుంచి మూడు రోజుల పాటు విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు, కుల సంఘాల ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు తెలిపారు. 25న యంత్ర శిలా విగ్రహ స్థిర ప్రతిష్ఠను స్మార్థ జ్యోతిష్య పురోహితుల ఆధ్వర్యంలో నిర్వహిస్తామని, మొదటి రోజు శనివారం ప్రత్యేక పూజలతో పాటు పట్టణంలోని పాత హనుమాన్ దేవాలయం నుంచి అమ్మవారి విగ్రహంతో ఊరేగింపు శోభాయాత్ర చేపడుతామని తెలిపారు. 24న యంత్ర పూజలు, రుద్ర హోమం, 25న ఉదయం 9 గంటలకు విగ్రహస్థాపన చేస్తామన్నారు. మూడు రోజుల పాటు ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. రాత్రి భజన కార్యక్రమాలు నిర్వహిస్తామని, భక్తులు అధిక సంఖ్యలో హాజరై విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

ముస్తాబైన ఆలయం

జమ్మికుంట: పట్టణంలోని వెంకటాద్రినగర్‌లో శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం, అబాది జమ్మికుంటలో శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి దేవాలయంలో ధనుర్మాసం ఉత్సవాల్లో భాగంగా శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారు ఉత్తర ద్వారా దర్శనం గావించనున్నారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు పూర్తి చేశారు. తెల్లవారు జాము నుంచి స్వామివారు భక్తులు దర్శనం చేసుకోవచ్చని వేద పండితులు తెలిపారు. దర్శనం అనంతరం తీర్థప్రసాదాల వితరణ ఉంటుందని ఆలయ కమిటీ చైర్మన్ ముక్క జితేంద్రగుప్తా తెలియజేశారు.


జమ్మికుంట: ఉత్తర ద్వార దర్శనం కోసం ఏర్పాట్లు

అక్రమ నిర్మాణాల కూల్చివేత


అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయిస్తున్న అధికారులు

హుజూరాబాద్: పట్టణంలోని పలు ఏరియాల్లో అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలను శుక్రవారం కూల్చివేశామని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తెలిపారు. వరంగల్ రోడ్డు హెచ్‌పీ పెట్రోల్ పంపు ఎదురుగా ఉన్న నిర్మాణంను, అలాగే జమ్మికుంట రోడ్డు గెలాక్సీ సూపర్ మార్కెట్ గల్లీ రోడ్డును ఆక్రమించి చేసిన నిర్మాణాలను తొలగించారు. డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్ టీమ్ మెంబర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

అక్బరుద్దీన్ దిష్టిబొమ్మ దహనం


గన్నేరువరంలో ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

గన్నేరువరం: మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ అనుచిత వ్యాఖ్యలు చేశారని గన్నేరువరంలో శుక్రవారం అక్బరుద్దీన్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ నాయకులు దహనం చేశారు. దళిత ఎమ్మెల్యేపై వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అనిల్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు నల్లా చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ కవ్వంపల్లి రాజయ్య, బుర్ర తిరుపతిగౌడ్, న్యాత జీవన్, మీసం రాములు, సత్యనారాయణ, బుర్ర మల్లయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు సుందరగిరికి మంత్రి పొన్నం ప్రభాకర్ రాక

చిగురుమామిడి: మండలంలోని సుందరగిరి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఉదయం వేకువజామున నిర్వహించే ముక్కోటి ఏకాదశి వేడుకల్లో రవాణా, బీసీ సంక్షేమశాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొంటారని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం సుందరగిరిలో మాట్లాడారు. పొన్నం మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటి సారి సుందరగిరికి వస్తున్నారని తెలిపారు. అనంతరం చిన్నముల్కనూర్‌లో జరిగే వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు హాజరవుతారని వివరించారు.

ప్రత్యేక వైద్యశిబిరం


జాగ్రత్తలు వివరిస్తున్న ఐసీటీసీ కౌన్సిలర్ సుజాత

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని పెద్దపాపయ్యపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నాగార్జున సీడ్స్ రైస్ మిల్లులో శుక్రవారం ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా బిహార్ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి రక్త నమూనాలను సేకరించారు. కార్మికులకు ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఐసీటీసీ కౌన్సిలర్ సుజాత అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఐసీటీసీ ఎల్టీ ప్రశాంత్, టీవీ సూపర్‌వైజర్ శ్రీనివాస్‌రెడ్డి, హెవీ నిశాంత్, సంపత్‌తో పాటు సీడ్స్ యాజమానులు దేవరవేని స్వామిరావు, పుల్లూరి కళింగరావుతో పాటు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


గన్నేరువరంలో రక్తదాన శిబిరం

గన్నేరువరంలో రక్తదాన..

గన్నేరువరం: రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో లియో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గన్నేరువరంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొడ్డు సునీల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి, సర్పంచ్ చింతలపల్లి నర్సింహారెడ్డి, లియో లయన్స్ అధ్యక్షుడు గౌతమ్, శ్రీధర్, సాయి, ప్రశాంత్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే


నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

రామడుగు: మండలంలోని వన్నారం గ్రామంలో శుక్రవారం మాజీ ఎంపీపీ తవుటు మురళి తమ్ముడు రాము మృతిచెందాడు. మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మృతదేహానికి నివాళి అర్పించారు. అలాగే రుద్రారం గ్రామానికి చెందిన జగన్నాథ సత్యనారాయణ మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంట్ల వెంకట్‌రెడ్డి, మండల రైతుబంధు కమిటీ కోఆర్డినేటర్ జూపాక కరుణాకర్, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



క్రీడాకారుడికి సన్మానం

హుజూరాబాద్: జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైన క్రీడాకారుడు ఎం.రాజేశ్‌ను ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ పట్టణంలోని హైస్కూల్ క్రీడా మైదానంలో శుక్రవారం అభినందించారు. కార్యక్రమంలో నాయకులు కొలిపాక శ్రీనివాస్, శంకర్, సురేశ్ ఉన్నారు.

పుస్తెమెట్టెలు అందజేత

మానకొండూర్: మండలంలోని కొండపల్కలలో శుక్రవారం అక్కపల్లి మల్లయ్యపోచమ్మ కుమార్తె వివాహానికి బీఆర్ఎస్ నాయకుడు గడ్డం నాగరాజు హాజరై పుస్తెమెట్టెలు అందజేశారు. ఎంపీటీసీ రజిత, నాయకులు శంకర్, తిరుపతి, రమేశ్, బొంగోని రేణుక, రవి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.



రైతుబంధు ఇస్తలేరు..

- ఆరు గ్యారెంటీలు అమలు చేసేవరకు పోరాడతాం
- కాంగ్రెస్ అబద్ధాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్


మాట్లాడుతున్న వినోద్‌కుమార్

తిమ్మాపూర్: కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేసేంత వరకు పోరాటం ఆగబోదని... కరీంనగర్ మాజీ ఎంపీ బోయిపల్లి వినోద్‌కుమార్ అన్నారు. బీఆర్ఎస్ తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు రావుల రమేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం మానకొండూర్ నియోజకవర్గస్థాయి విస్తృత సమావేశం కొత్తపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఇచ్చి ఆరు గ్యారెంటీలలో రెండే అమలు చేశారన్నారు. అబద్ధపు గ్యారెంటీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. రైతుబంధు ఇస్తలేరు, నిరుద్యోగ భృతి ఇస్తానని పది రోజుల్లోనే మాట మార్చారని ఆరోపించారు. కరీంనగర్ ఎంపీగా ఐదేళ్లలో బండి సంజయ్ ఎన్ని నిధులు తెచ్చారని ప్రశ్నించారు. మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌ను నిలదీస్తూనే ఉంటామని, హామీలు అమలు చేసే వరకూ పోరాడతామన్నారు. కాంగ్రెస్ అబద్ధాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని క్యాడర్‌కు సూచించారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తన భాష మార్చుకునేంత వరకు తగ్గేది లేదని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. స్వార్థపరులు పార్టీని వీడారని నిజమైన కార్యకర్తలు, నాయకులు మాత్రమే పార్టీలో ఉన్నారని తెలిపారు. అబద్ధపు మాటలు చెప్పి మానకొండూర్ నియోజకవర్గ ప్రజలను మోసం చేసి కవ్వంపల్లి అధికారంలోకి వచ్చాడని అన్నారు. పదేళ్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేశానని, ప్రజలు గుండెల్లో పెట్టుకొని చూసుకున్నారని పేర్కొన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కార్యకర్తలందరికి అందుబాటులో ఉంటానని, ఏ కష్టమొచ్చిన అండగా ఉంటానని, రాబోయే రోజుల్లో గెలుపు మనదేనని భరోసా ఇచ్చారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించా లని, నాయకులు, కార్యకర్తలు అందరూ సైనికుల్లా పని చేయాలని కోరారు. జెడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండిలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

చొప్పదండి: మండలంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చొప్పదండి మున్సిపాలిటీలో కమిషనర్ శాంతికుమార్, వైస్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి కేక్ కట్ చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు, టీచర్లు కేక్ కట్ చేశారు. వివిధ రకాల వేషధారణలతో వేడుకల్లో పాల్గొన్నారు.

